




మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 23 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


# దినదినాభివృద్ధి చెందుతున్న సిద్దిపేట

- వైద్య కళాశాలలు, వైద్య సేవలు సిద్దిపేటలోనే
- ప్రతిపక్షాలు ఊహించని రీతిలో సిద్దిపేటకు రైలు
- త్వరలో రూ.7 కోట్లతో ముదిరాజ్ ఫంక్షన్ హాల్
- కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు
- పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ ప్రతినిధిః ఒకప్పటి సిద్దిపేటకు నేటి సిద్దిపేటకు మార్పు చాలా ఉందని, సీఎం కేసీఆర్ ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో సిద్దిపేటను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దామని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షురాలు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొమ్మదారి పద్మ, ఆమె కుమారుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలతో 55 మంది అనుచరులు, కార్యకర్తలు మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ





సిద్దిపేట ఆరోగ్య, పరిశుభ్ర, పచ్చదన సిద్దిపేటగా మారిందని, యుజిడితో డ్రైనేజీ సమస్య తీరిందన్నారు. కాలేజీలంటే హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, కానీ నేడు నలువైపులా కాలేజీలు, యూనివర్సిటీలు రావడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పాయన్నారు. అన్ని రకాల డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, అన్ని రకాల డాక్టర్ల చదువులు సిద్దిపేటలోనే ఏర్పాటు చేసుకున్నామన్నారు. లక్షల ఎకరాలకు రంగనాయక సాగర్ ద్వారా నీళ్లందిస్తున్నట్లు తెలిపారు. కోమటి చెరువును చూడడానికి సుదూర ప్రాంతాల నుండి వస్తున్నారని, కోమటి చెరువు ఎంతో అభివృద్ధి చెంది పర్యాటక ప్రాంతంగా మారిందన్నారు. సిద్దిపేటలో రైలొస్తుందా అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు ఇప్పుడు రైలు వచ్చిందని తెలిపారు. ఓట్ల కోసమే ఇంటింటికి నాయకులు వస్తారని, ఓట్లయిపోయిన తర్వాత ఏ ఒక్కరు కనిపించరని, ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం తపించే నాయకులకు ఓట్లేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో రూ.7 కోట్లతో ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గౌడ ఫంక్షన్ హాల్ ప్రారంభించినట్లు వైశ్యుల ఫంక్షన హాల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. సిద్దిపేటలో అభివృద్ధి నిరంతరంగా సాగుతుందని మరొకసారి లక్ష మెజార్టీతో గెలుపు సాధించి సిద్దిపేట ప్రతిష్టను , గౌరవాన్ని పెంచేందుకు కృషి చేద్దామన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు దరిపల్లి శ్రీనివాస్, మహమ్మద్ ఛాంద్, లగిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటకు ప్యాసింజర్ రైలు నడపండి

## రైల్వే బోర్డు ఛైర్మన్ జయవర్మసిన్హాను కోరిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఢిల్లీలోని భారతీయ రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన రైల్వే బోర్డు ఛైర్మన్, సిఈఓ జయవర్మ సిన్హాను కలిసి సిద్దిపేట ప్రజల చిరకాల కోరిక సిద్దిపేటకు రైలు అన్నారు. అది సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల కృషి ఫలితంగా పూర్తయిందన్నారు. ఈ మేరకు ప్రజా రవాణా సౌకర్యార్థం సిద్దిపేటకు ప్యాసింజర్ రైలు నడపాలని , దీని ద్వారా చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని కోరుతూ వినతిపత్రం అందించారు.





## రైతుల రుణమాఫీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

-కొత్త రుణాలపై అవగాహన కల్పించాలి

-బ్యాంకర్లు పెండింగ్ పనులపై దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

3 లో



## గాజులపల్లిలో స్వచ్ఛతా హీ సేవ

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



దౌల్తాబాద్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ – 2023 కార్యక్రమంలో భాగంగా గాజులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే నిర్వహించారు. అప్పాయిపల్లిలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించిన గ్రామంలోని వీధుల ఇళ్లలో నిల్వ ఉంచిన నీటిని పారబోసి మహిళలకు డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి అవగాహణ కల్పించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండి అనారోగ్యం బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సవ్వ కేశబోయిన ప్రభాకర్, నరేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, అంగన్‌వాడి టీచర్ సరోజన, ఆశా వర్కర్ రజిత, నర్సయ్య, ఎల్లం, నర్సింలు, నరేందర్, సత్తయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులోంచి నాలుగు కిలోల కణతి తొలగించిన వైద్యులు





దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః దుబ్బాక ప్రభుత్వాసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులోంచి నాలుగు కిలోల కణతిని తొలగించి ఉపశమనం కలిగించారు. దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన సిద్ధవ్వ అనే మహిళ గత సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడు తుంది. ఈ మేరకు దుబ్బాక ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించగా డా. హేమరాజ్‌సింగ్ వైద్య పరీక్షలు నిర్వహించి మహిళ కడుపులో కణతిని గుర్తించి శుక్రవారం తన వైద్య బృందంతో కలిసి శస్త్ర చికిత్స నిర్వహించి ఆమె కడుపులో నుండి నాలుగు కిలోల కణతిని తొలగించారు. ప్రస్తుతం సిద్ధవ్వ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు హేమరాజ్‌సింగ్ తెలిపారు.



## మజీద్ కమిటీ అధ్యక్షులు ఖలీల్‌కు సన్మానం

### రానున్న రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలి

### అంబేద్కర్ సంఘం కార్యదర్శి తునికి సురేష్ వెల్లడి

దుబ్బాక, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి మజీద్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని దుబ్బాక అంబేద్కర్ సంఘం కార్యదర్శి తునికి సురేష్ అన్నారు. శుక్రవారం నూతనంగా ఎన్నికైన ఆమా మజీదు కమిటీ అధ్యక్షులు ఖలీల్‌కు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రెండవసారి మజీద్ కమిటీ అధ్యక్షునిగా ఖలీల్ ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఎన్నికైన ఖలీల్ ముసిల సోదరులకు, సోదరీమణులకు మరెన్నో సేవలు అందించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ ఖలీల్ మాట్లాడుతూ నేడు అంబేద్కర్ సంఘం సభ్యులు సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మజీద్ కమిటీ అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, నిఖిల్, కాల్వ సాగర్, రఘు, ఆస సాగర్, మాడ సురేష్, ఆస స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట దొంగల ముఠా అరెస్ట్

### -సిద్దిపేట ఏసిపి సురేందర్ రెడ్డి

సిద్దిపేట, సెప్టెంబర్ 22, మనం న్యూస్ ప్రతినిధిః దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న అంతర్రాష్ట దొంగల ముఠాను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పలు కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారన్నారు. మహారాష్ట్రలోని జాల్నా జిల్లాకు చెందిన మిథున్ జాదవ్, రమేష్ షిండే, మంగేష్ జాదవ్‌లతోపాటు మరో నలుగురు ఈనెలలో సిద్దిపేటలోని ప్రశాంత్‌నగర్‌లో మూడు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి ఆభరణాలు, డబ్బును దొంగిలించారు. ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా సిపి ఆదేశాల మేరకు స్పెషల్ టీమ్ కృష్ణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ సంజయ్, నరసింహారావు,ఎస్ఐ కిరణ్, సిసిఎస్ సిబ్బందిల టీమ్ గురువారం దొంగలముఠాను మహారాష్ట్రలోని ఆస్టి ప్రాంతంలో గుర్తించి అరెస్ట్ చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి తెలిపారు. వీరి ముఠాలో నలుగురు పరారీలో ఉన్నారని, వారిని అతి త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## ఉద్యమకారుల చిహ్నం పైలాన్‌ను విస్మరిస్తున్న ప్రభుత్వం

### దీక్ష శిభిరం పైలాన్ కూల్చివేయడం సరికాదు

### సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారులను మరిచి ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడ్డుపడిన ద్రోహులను సీఎం కేసీఆర్ ప్రభుత్వం పదవులను అంటగడుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ దాదాపు వేయి రోజులకు పైగా సిద్దిపేటలోని పాత బస్టాండ్ వద్ద దీక్ష శిభిరం ఏర్పాటు చేసి నిరాహార దీక్షలు చేయడం జరిగిందని, ఇటీవల పాత బస్టాండ్ కూల్చివేసి నూతన బస్టాండ్ నిర్మించారని, పైలాన్‌ను కూఆ కూల్చివేసారని ,ఇది సరైన పద్ధతి కాదన్నారు. బస్టాండ్ నిర్మించినప్పటికీ పైలాన్‌ను మాత్రం ఎందుకు నిర్మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది అమరుల త్యాగాలకు ప్రతిరూపంగా పైలాన్ నిర్మించడం జరిగిందని దాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. నియంతలా వ్యవమరిస్తున్న సీఎం కేసీఆర్ తీరును ఉద్యమకారులంతా కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని, ప్రభుత్వం తప్పనిసరిగా పైలాన్ తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. నిరంకుశ పాలనసాగిస్తున్న కేసీఆర్‌ను గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రశీద్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపయ్యకు పూజలు



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు బొజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గణపయ్యకు నిత్యం పూజలు చేస్తూ గ్రామంలో ప్రజలందరూ సంతోషంగా, సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని నిత్యం ఆ గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్నామన్నారు. నవరాత్రులు ముగించుకొని గణపయ్యను నిమజ్జనానికి సాగనంపుతామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి , నాగరాజు, రామస్వామి, రంజిత్‌రెడ్డి, అభినందన్‌రెడ్డి, నిహాంత్‌రెడ్డి, నవీన్, రాకేష్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద ముస్లిం యువకుడి అన్నదానం

### అభినందించి సత్కరించిన మిత్రులు

పాపన్నపేట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః మండల కేంద్రమైన పాపన్నపేటలో శివాజీ చౌరస్తా వద్ద అడ్డా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన శివాజీ యూత్ సభ్యుల తోటి స్నేహితుడు మహమ్మద్ హైమద్ (చోటు) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డా ఫ్రెండ్స్ సభ్యులు వారితో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన నిర్వాహకులు చోటు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి హిందూ సోదరులే స్పూర్తిగా గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేపడుతున్నానని, గతంలో కూడా గణపయ్య మండపం వద్ద అన్నదానం నిర్వహించానని తెలిపారు. అంతేకాకుండా అయ్యప్పల మాలధారణ సమయంలో స్వాములకు బిక్ష సైతం ఏర్పాటు చేశానని, అయ్యప్పను గణపతిని నమ్మిన వారికి శుభం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి యువజన సంఘాలు, భక్తులు, అధిక సంఖ్యలో విచ్చేయడంతో అన్నదాన



నిర్వాహకులు చోటు ఆనందం వ్యక్తం చేశారు.

# రైతుల రుణమాఫీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**-కొత్త రుణాలపై అవగాహన కల్పించాలి**

**-బ్యాంకర్లు పెండింగ్ పనులపై దృష్టి సారించాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**



సిద్దిపేట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ ప్రతినిధిః ప్రభుత్వం రైతులకు చేస్తున్న రైతు రుణమాఫీ ప్రక్రియ , కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో ఆయన రైతురుణమాఫీ ప్రక్రియ, కొత్త రుణాల పంపిణీ గురించి అదనపు జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపిజివిబి బ్యాంకులో 8 వేల మంది రైతులకు గాను రూ. 60 కోట్లు, ఎస్‌బిఐలో 6 వేల మందికి గాను 35 కోట్లు, యుబిఐలో 4 వేలకు గాను 20 కోట్లు, ఇతరత్రా బ్యాంకుల్లో సుమారు 4 వేల అకౌంట్లకు గాను 50 కోట్లు పెండింగ్‌లో ఉన్న రైతు రుణమాఫీ నగదును వేగంగా రైతులకు అందించాలని బ్యాంకర్లకు తెలిపారు. డిబిటి ఫెయిల్యూర్ పెండింగ్‌లో ఉన్న 256 అకౌంట్లకు రైతురుణమాఫీ పోర్టల్‌లో ఎస్‌బిఐ, ఏపిజివిబి బ్యాంకుల్లో అప్‌లోడ్ చేయాలని



ఆదేశించారు. బ్యాంకర్ల నుండి వివిధ గ్రామాల్లో పెండింగ్ జాబితాను తీసుకొని సమస్యలను తీర్చాలన్నారు. తదుపరి జరిగే సమావేశాలకు బ్యాంకర్ల ఆర్‌ఎంలు ఖచ్చితంగా హాజరుకావాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త రుణాలు అందుకునేందుకు అర్హత కలిగిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి రైతులకు రుణాలకు సంబంధించిన విషయాల గురించి వివరించాలన్నారు. గ్రామాల్లోని రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి క్రాప్‌లోన్‌లు తీసుకునేలా రైతులను ప్రేరేపించాలన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 3500 వీధి వ్యాపార రుణాలను వారంలోపు మెప్మా అధికారుల సహాయంతో బ్యాంకు మేనేజర్‌లు అందించాలని ఆదేశించారు. సెర్ప్‌లో 136 ఎంసిబిలకు గాను 11 కోట్లు, మెప్మా పరిధిలోని 75 ఎంసిబిలకు గాను 7 కోట్లు, బ్యాంకు లింకేజీలో వాంరలోపు పూర్తి చేయాలన్నారు. ఆహార ఉత్పత్తి పిఎఫ్‌ఎంఈ పరిధిలోని 94 యూనిట్లు వేగంగా పూర్తి చేయాలని, ట్రైకర్‌లోన్ పెండింగ్‌లో ఉన్న 20 రుణాలు, 131 ఎస్సీ కార్పోరేషన్ రుణాలను క్యాంప్ నిర్వహించి వారంలోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిఆర్‌డిఏ పిడి జయదవే ఆర్య, ఎస్‌బిఐ ఆర్‌ఎం అరుణ్, జ్యోతి, యుబిఐ డిఆర్‌ఎం రాఘవ రీజనల్ అధికారులు , మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తుక్కాపూర్‌లో గ్రామ సభ

**పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన**

తొగుట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ చిక్కుడు చంద్రం ముదిరాజ్ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, వీధి దీపాలు, మురికి కాలువల పరిశుభ్రత గురించి, గ్రామంలోని ఇతర సమస్యల పట్ల వార్డు సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా భాగంగా తుక్కాపూర్‌లో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, గ్రామంలో అపరిశుభ్రత వల్ల డెంగ్యూ, మలేరియా, వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ వార్డు మెంబర్ల సమక్షంలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి, వార్డు సభ్యులు బోయిని బాలరాజు, చెరుకు రేణుక, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆశ వర్కర్ చిక్కుడు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషితో సీఎంఆర్‌ఎఫ్ పంపిణీ

**మల్లుపల్లి ఉప సర్పంచ్ కనకరాజు**



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్‌రావు సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించినట్లు మల్లుపల్లి ఉప సర్పంచ్ కనకరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో బట్టికాడి నర్సింలు, రుద్రారం శ్యామల, జింకని రేవణ్, జింకని శ్రీమన్‌లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో నిరుపేద కుటుంబ ప్రజలు వైద్యం చేయించుకొని సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేయడంతో వారికి చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, కనకయ్య , శ్రీనివాస్, కుమార్, రాజు, భానుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆపద ఎదురైతే వెంటనే షీ టీమ్‌కు సమాచారం అందించాలి**

**విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ భువనేశ్వర్‌రావు**



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధి భూంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి ఉంటూ సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా ఉండాలన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా చదువుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 673443 నెంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడూ షీ టీమ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ, షీ టీమ్ సిబ్బంది, కిషన్ పవర్, వీణ, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌తోపాటు తదితరులు ఉన్నారు.





## నిరుద్యోగుల చేతిలో బిఆర్‌ఎస్ పతనం తప్పదు

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్**

బెజ్జంకి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః గత ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన నిరుద్యోగు భృతి అమలు చస్తామని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కారన్నారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగుల చేతుల్లో బిఆర్‌ఎస్ పతనం ఖాయయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ మండిపడ్డారు. శుక్రవారం బెజ్జింకి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ మండల మహాసభ స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ నిరుద్యోగుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరస్తున్నాయని, యువత పెద్ద చదువులు చదివి ఇక్కడ ఉపాధి లేక విదేశాలకు కూలీలుగా వలసపోతున్నారన్నారు. ప్రభుత్వ శాఖలో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదని, దీని మూలంగా ఉపాధి లేని నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో నిరుద్యోగ తగిన బుద్ధి చెప్తుందన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఛైర్మన్‌గా వెంకటయ్య నియామకం పట్ల ఐతం శ్రీనివాస్ హర్షం



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః భూంపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు బక్కి వెంకటయ్యకు ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించడం హర్షించదగ్గ విషయమని బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఐతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు.

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో

# గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి అధికారంలో ఉండి పేద ప్రజలపై భారం మోపుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి రాగానే ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, దేశంలో బీజేపి పార్టీలు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్, మహేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## లక్ష్య సాధనకై విద్యార్థులు ముందుకు సాగాలి

### తొగుట ఎస్ఐ లింగం



తొగుట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదివి విజయం సాధించాలని తొగుట ఎస్ఐ లింగం, గజ్వేల్ షీ టీమ్ బృందం సూచించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై తొగుటలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు శుక్రవారం గజ్వేల్ షీ టీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు కలిసిమెలిసి ఉండాలని, సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలన్నారు. ఎవరు కూడా బాల్యవివాహాలు చేసుకోవద్దని, మానవ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులమంటూ ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాంటి కాల్స్ విషయాలు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడూ షీ టీమ్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ మీనాక్షి, తొగుట ఏఎస్ఐ రాంరెడ్డి, గజ్వేల్ షీ టీమ్ బృందం, ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుళ్లు రామచంద్రారెడ్డి, మహేష్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ పేదలకు అండగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు

### బీజేపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్

తొగుట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః నిరుపేదలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అంబాటులో ఉంటున్నారని బీజేపి పార్టీ తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. కాన్గల్, గోవర్ధనగిరి, ఎల్లారెడ్డిపేట గ్రామాలకు చెందిన షీలా అంజయ్యకు రూ.9 వేలు, గొల్ల ఆగయ్యకు రూ. 9 వేలు, తోయేటి వెంకటమ్మకు రూ. 22 వేల 500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతోబీజేపి మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ పని చేసే నాయకుడు లేకుంటే అభివృద్ధి కుంటుపడుతుందన్న విషయాన్నిగమనించి ప్రతిపక్ష నాయకుడైనా సరే అని దుబాబక ప్రజలు ఉప ఎన్నికల్లో బీజేపి తరుపున రఘునందన్‌రావును ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. నాటి నుండి తీరిక లేకుండా నిరంతరం దుబ్బాక నియోజకవర్గ అబివృద్ధికై అసెంబ్లీలోనే కాకుండా వివిధ వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినందునే నేడు బిఆర్ఎస్ నిధులు మంజూరు చేసిందన్నారు. తొమ్మిదేళ్ల నుండి ఏమీ చేయలేని ఎంపి ఇప్పుడు పనులన్నీ మేమే చేస్తున్నామంటూ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి, ఎల్లారెడ్డిపేట గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, గ్రామాధ్యక్షులు గొల్ల స్వామి యాదవ్, నాయకులు మాధవరెడ్డిగారి సుభాష్‌రెడ్డి, మరుపల్లి రాజు గౌడ్, మరుపల్లి మల్లేశ గౌడ్, గుల్ల రాజు, పరమేష్, నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్య

### మంత్రి హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపిన వెంకటయ్య



మిరుదొడ్డి, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన బక్కి వెంకటయ్య శుక్రవారం మంత్రి హరీష్‌రావును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా తనకు బాద్యతలు అప్పగించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. హరీష్‌రావును కలిసిన వారిలో ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి, తెరాస నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, గుండం రాజమహేందర్‌రెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.



## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చిన్నకోడూరు, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుంటుందనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ అన్నారు. మండల పరిధి మెట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డిలతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా సిసి రోడ్లను నిర్మించినట్లు తెలుపుతూ మెట్‌పల్లిలో రూ. 20 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మెట్‌పల్లి గ్రామం అభివృద్ధి పనులతో ఆదర్శంగా ముందుకు దూసుకుపోయిందన్నారు. రూ.40 లక్షల నిధులతో మాచాపూర్, మెట్‌పల్లి గ్రామాలను కలిపే బీటి రోడ్డు రోడ్డును రెన్యువల్ చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కనకరాజు, ఉప్పసర్పంచ్ కొత్త శంకర్, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, ధర్మాజీపేట తిరుపతిరెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్వర్యంలో రైతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ కమీషన ర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుండి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి, జనగామ మార్కెట్లలో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా 15 నుండి నెల రోజుల వరకు వస్తున్నాయని, తమను ఇబ్బందులకుగురి చేస్తున్నారన్నారు. పట్టుగూళ్లు అమ్మిన రోజే రైతులకు మార్కెట్‌లో డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై అధికారులు సానుకూలంగా స్పందంచినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దోళ్ల నరసింహులు, అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు పిఎస్ యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకట్రామిరెడ్డి, సహాయ కార్యదర్శి దేవయ్య, కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, తులసిరామ్, బొగ్గుల నర్సింలు, శ్రీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్‌కు మరో షాక్

### పోసాన్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ యువకుల రాజీనామా

### ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరిక

దౌల్తాబాద్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః మొన్నటి వరకు బిఆర్ఎస్‌కు కంచు కోటగా నిలిచిన దౌల్తాబాద్ మండలం ఎన్నికలు సమీపిస్తున్న వేళ కంచుకోట మెల్లమెల్లగా కదులుతూ బీజేపికి బలాన్ని చేకూర్చేలా నిలుస్తుంది. మొన్నటికి మొన్న దౌల్తాబాద్ మండలం నుండి ఓ ప్రజాప్రతినిధి బీజేపిలో చేరగా శుక్రవారం రోజున మండల పరిధిలోని పోసాన్‌పల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేతుల మీదుగా వారు బీజేపి పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిష్పక్షపాతంగా, నిష్కల్మశంగా అందిస్తున్న సేవలను యువత గమనిస్తున్నారని,





దాని ఫలితమే నేడు పోసాన్‌పల్లి గ్రామ యువత బీజేపిలో చేరడానికి నిదర్శనమన్నారు. బీజేపి ఎల్లప్పుడూ యువతను ప్రోత్సహిస్తూ, యువతలోని నైపుణ్యాన్ని వెలికితీసేలా,యంగ్ ఇండియాను తయారు చేసేలా, ప్రతి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తనదైన శైలిలో ముందుకు సాగుతుందన్నారు. ఇవేమీ పట్టని బిఆర్ఎస్ బీజేపిపై అసత్య ప్రచారాలు, దూషణలు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంటే బిఆర్ఎస్ తమ కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తూ, రాష్ట్ర పతనానికి కారణమవుతుందన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరింతమంది బీజేపిలో చేరనున్నారని, మరోసారి దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి జెండా ఎగరడం ఖాయమన్నారు. బీజేపిలో చేరిన వారిలో అబ్రమైన శ్రీశైలం, ప్రశాంత్, సుధాకర్, జయరాములు, సుధాకర్, నవీన్, కృష్ణ, రాము, సత్యం, ఎల్లం, పోచయ్య,న ర్సింలు, లక్ష్మీపతి, రజనీకాంత్, మల్లేశం, నాగరాజు, అరవింద్, విజయ్, కాంత్, కర్ణాకర్, మహేష్, తరుణ్, విగ్నేష్, భాస్కర్, శ్రీకాంత్, రాజు, నరేష్, నాగులు , తులసీదాస్, రాజు తదితరులు పార్టీలో చేరారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ అందజేత



దౌల్తాబాద్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిటిసి దేవేందర్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పుల్లన్నగారి భూపాల్‌రెడ్డి ఆసుప్రతి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు మంజూరు చేసుకున్నారు. ఈ మేరకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదవ్‌రెడ్డి, ఇప్ప దయాకర్, డైరెక్టర్ సత్తయ్య, బిసి సంఘం అధ్యక్షులు బొటుక సత్తయ్య, ఉప్పరపల్లి రాజు, జనగామ రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌వర్క్ రిపేర్ చేస్తూ యువకుడి మృతి



దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః సెల్ నెట్‌వర్క్ రిపేర్ చేస్తూ కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామక్కపేటలోని గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల వద్ద రంజిత్ కుమార్ (30) అనే యువకుడు నెట్‌వర్క్ పనుల కోసం హాస్టల్‌లోని నెట్‌వర్క్ టవర్ ఎక్కి రిపేర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. ఈ మేరకు స్థానికులు రంజిత్ చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. అనంతరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఎమ్మెల్యే సహకారంతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ అందజేత

దౌల్తాబాద్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశానుసారం దౌల్తాబాద్ మండల బీజేపి పార్టీ అధ్యక్షులు పోతరాజు కిషన్ సూచన మేరకు సూరంపల్లి గ్రామ బీజేపి నాయకులు సూరంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు తలారి రాజు, చామంతి మహేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. గ్రామంలో ఇంకెవరైనా ఆసుపత్రిలో చూపించుకున్న





బిల్లులుంటే ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు , సూరంపల్లి గ్రామ సర్పంచ్ బొల్లం స్వామి, బూత్ అధ్యక్షలుఉ కెంబసారి మల్లేశం, బీజేపి నాయకులు ముత్యాల శ్రీనివాస్, దౌల్తాబాద్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు, తోడంగి స్వామి, తోడంగి రాజు, తైల మల్లేశం, కడారి శంకర్, బొమ్మ కనకయ్య, తైల యాదయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని వారికి పథకాలు

### లోకల్ లీడర్ మాయాజాలం... లబ్ధిదారుల ఆశలకు గండి

### బాహాటంగా వెలిసిన ఫ్లెక్సీలు... పాలమాకులలో ఫ్లెక్సీ సంచలనం

నంగునూరు, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటే గ్రామాల్లోని లోకల్ లీడర్లు తమ మాయాజాలంతో నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించకుండా తమకు అనుకూలంగా ఉన్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి హరీష్‌రావు చొరవ చూపి నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదంటూ శుక్రవారం బాధితులు పాలమాకుల బస్టాండ్ వద్ద తమ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని వేశారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలకు మేము అర్హులం కామా.... అని నిరసన వ్యక్తం చేస్తూ పాలమాకుల గ్రామానికి చెందిన ఎండి. రఫిక్, శనిగరం కనకయ్య, నాగిరెడ్డి, రాజిరెడ్డిల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీ హుస్నాబాద్ సిద్దిపేట రోడ్డు పాలమాకుల బస్టాండ్ వద్ద వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలో తమకు మైనార్టీ లోన్, డబుల్ బెడ్‌రూమ్,




బిసి లోన్, గృహలక్ష్మి వంటి పథకాలకు మేము అర్హులం కాదా, మాకు ఎందుకు ఇవ్వరు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వినూత్న రీతిలో బాధితులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై పెట్టిన ఫ్లెక్సీలు చూస్తూ అటుగా వెళ్లే ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# దండం పెట్టి అడుగుతున్నా... షాదీఖానా ఏమైంది?

### - మండల కో ఆప్షన్ ఎక్బాల్

### -ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### -ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బాలేశం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సర్వసభ్య సమవేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. డెంగ్యూల వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా దోమల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా



ఆరోగ్యశాఖ ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ మాట్లాడుతూ దండం పెట్టి అడుగుతున్నా మండల కేంద్రంలో షాదీఖానా ఏమైందని మండల ఎంపిపి, జెడ్పిటిసిని అడిగారు. రూ. 1 కోటితో మైనార్టీ షాదీఖానా మంజూరైందని చెప్పినప్పటికీ నేటికీ నోచుకోలేదన్నారు. మైనార్టీలు ఆర్థికంగా వెనుకబడిన వారు, వారి జీవనోపాధి నిమిత్తం కూలీ పని, చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నారన్నారు. అనంతరం సర్పంచ్‌లు నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి ఏచసి ప్రారంభించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి మహిళా రిజర్వేషన్ బిల్లు, కొత్త పార్లమెంట్‌లో చారిత్రాత్మక బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవితలకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశంలో ఎంపిపి, జెడ్పిటిసిలు, అధికారులకు స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

గజ్వేల్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలాంటిదని ఎంపిటిసి బూర్గుపల్లి రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని తన మిత్రుడు సంఘాపూర్‌కు చెందిన మహ్మద్ అఫీజ్‌కు రూ.25 వేల చెక్కును ఎమ్మెల్సీ యాదవరెడ్డి ద్వారా ఇప్పించారు. ఈ సందర్భంగా తెరాస పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంటి నేటి వరకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాలిగామ నర్సింలు, నిమ్మ రమేష్‌లు ఉన్నారు.

## నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

### జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డిలు అన్నారు . మండలంలోని గొల్లపల్లికి చెందిన సత్యనారాయణ, రాజులు కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరగా వారికి అధిక డబ్బులు ఖర్చువడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులు సత్యనారాయణకు రూ. 11 వేలు, రాజుకు రూ.7 వేలు చెక్కులను బాధితులకు మండల నాయకులతో కలిసి జెడ్పిటిసి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్, కో ఆప్షన్ ఎక్బాల్, ఎంపిటిసి రమ్య, గొల్లపల్లి సర్పంచ్ మమత అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్, ఉప సర్పంచ్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## పది పైసల నాణేలతో గణపతి చిత్రం

### చిత్రించిన రామకోటి రామరాజు



గజ్వేల్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః వినాయకచవితి నవరాత్రుల్లో భక్తులు భగవంతున్ని అనేక రకాలుగా తొమ్మిది రోజుల పాటు భక్తితో వేడుకుంటారు. అదేవిధంగా భక్తితో భగవంతుని చిత్రాలు అనేక విధాలుగా చిత్రించి భక్తిని చాటుకుంటారు. అదేకోవలో గజ్వేల్‌కు చెందిన శ్రీ రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు నిలిచారు. వినూత్నంగా తన చిన్ననాటి పది పైసలను ఉపయోగించి గణపతి చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భక్తితో ఆరాధిస్తే భగవంతుడి కరుణాకటాక్షాలు పొందవచ్చున్నారు. ప్రతి ఒక్కరు దైవారాధన చేయాలన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటరాక్టివ్ క్లబ్ కమిటీ ఎన్నిక




గజ్వేల్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సె యింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్ర జ్ఞాపూర్‌లో విద్యార్థులకు ఇంటరాక్ట్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంతర్జాతీయ మెజీషియన్, మోటివేట ర్ శ్యామల వేణు విద్యార్థులతో మాట్లాడి సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూతనివ్వడం కోసం ఈ కమిటీ పని చేస్తుందన్నారు. వెనుకబడిన విద్యార్థులు ఏ రంగంలో ప్రతిభ కనబరుస్తారో వారిని ప్రోత్సహించడానికి కావాల్సిన పుస్తకాలు, యూనిఫార్మ్, షూస్ అందించడమే కాక క్రీడారంగంలో నైపుణ్యం ప్రదర్శించిన వారికి ఆర్థిక సహకారం అందించడానికి ఈ కమిటీ పని చేయాలన్నారు.సిద్దిపేట విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విద్యను అందించే ఉద్దేశంతో సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని వీక్షించేందుకు ఇంటర్నెట్‌తో కూడిన ప్రతి క్లాసరమూలో టివిలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాబు గౌడ్, అడ్వైజర్ హరిశంకర్, సెక్రటరీ నరసింహారెడ్డి, అట్రాక్టివ్ ఛైర్మన్ మెంబర్ చంటి , వాటర్ అండ్ శానిటేషన ఛైర్మన్ కర్ణాకర్‌రెడ్డి ప్రిన్సిపల్ కాటరాయప్పలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులుగా నహీం

### నియామక పత్రం అందించిన మంత్రి హరీష్‌రావు







సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః బిఆర్ ఎస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తను గుర్తిస్తూ వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులుగా తొగుట మండలం కాన్గల్‌కు చెందిన ఎం.డి. న హీం, సిద్దిపేటకు చెందిన చెందిరెడ్డి మహేష్‌రెడ్డిని పట్టణ పార్టీ ఉపాధ్యక్షులుగా, ఎండి యాసీమ్‌ను పట్టణ పార్టీ కార్యదర్శిగా నియమించారు.ఈ మేరకు శుక్రవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి హరీష్‌రావు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కోసం, పార్టీ పటిష్టత కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండున్నర దశాబ్ధాల నిరీక్షణ

### నూతన శకానికి తెరలేపిన మహిళా రిజర్వేషన్ బిల్లు

### ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి



గజ్వేల్, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః పార్లమెంట్‌లోలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండున్నర దశాబ్ధాల నిరీక్షణ తర్వాత నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన పోరాటల వల్లే ఈ మహిళా బిల్లు ఆమోదం పొందిందని ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహిళా బిల్లు కోసం నిరంతరం కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవితకు మండల మహిళామణులందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

## నియోజకవర్గంలో 100 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని 100 మంది జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. వీరితోపాటు కాజిపల్లి గ్రామానికి చెందిన 30 మంది రోడ్డు నిర్వాస బాధితులకు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సోషల్ మీడియా మూలంగా మీడియా వార్తా కథనాలు విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చేప్టే అభివృద్ధి ంసక్షేమ పథకాల అమలులో లోటుపాట్లుంటే వార్తల ద్వారా తెలియజేయాల్సిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటి సారిగా వంద కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మొదటి విడతగా ప్రభుత్వ గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, రెండో విడతలో అక్రిడేషన్ కార్డులేని జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్తలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందిస్తామన్నారు.

-ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కృషి అభినందనీయం

-ప్రెస్‌అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ




పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కృషి అభినందనీయమని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రూ. 60 లక్షలతో జర్నలిస్టుల కోసం ఆరోగ్య బీమా చేయించడం చారిత్రాత్మకమన్నారు. దీంతోపాటు సొంతింటి కలను సాకారం చేసేలా ఒకేసారి వంద మందికి అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఇంటి స్థలాలు కేఆయించడం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, జెడ్పిటిసిలు సుధాకర్‌డ్డే, సుప్రజా వెంకట్‌రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపిపిలు సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్‌లు తుమ్మల పాండురంగారెడ్డి, లలిత సోమిరెడ్డి, రోజా బాల్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాములు గౌడ్ కార్పోరేటర్లతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడుపాయల నూతన ఈఓగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌రెడ్డి



పాపన్నపేట, సెప్టెంబర్, 22, మనం న్యూస్ః తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గా మాత దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా మోహన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పని చేసిన ఈఓ సార శ్రీనివాస్ నూతన ఈఓకు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా పాలక మండలి ఛైర్మన్ బాలా గౌడ్, ధర్మకర్తలు నూతన కార్యనిర్వహణాధికారిని ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాగా మోహన్‌రెడ్డికి ఇదివరకే ఇక్కడ పని చేసిన అనుభవం ఉండడం విశేషం.

## సాయి కుటుంబానికి రాచర్ల నరేష్ ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త రాగుల సాయి మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల న రేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. సాయిలేని లోటు తీరనిదని ఎవరు సమకూర్చలేరన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారితోపాటు మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బాల్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కాటా శ్రీనివాస్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో చేయూత



పటాన్‌చెరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గుండ్రవ్ అనే నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న కేఎస్‌జి యువసేన నాయకులు పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌కు తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. అందించిన వారిలో షేక్ ఉమేర్, మహేష్, షేక్, జుబేర్, అమాన్, ఖాన్, అస్లామ్ షేక తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి మండపాల్లో నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ఆటో యూనియన్, పద్మారావు నగర్ కాలనీ, తేజ కాలనీ, శ్రీ వివేకానంద గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలలో గణపతికి నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్‌ఎంఆర్ యువసేనలో యువత ఎక్కువగా, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు వారు ఎప్పుడూముందుంటారని, వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువజన సంఘాలు, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్స్ పై టాస్క్‌ఫోర్స్ దాడులు

### మూడు హోటల్స్, 40 మంది పై కేసులు నమోదు

హుస్నాబాద్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః పట్టణ కేంద్రంలోని హోటల్స్ పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేసారు. ఈ సందర్భంగా ఆరు బృందాలుగా విడిపోయి మూకుమ్మడిగా ఒకేసారి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మూడు హోటల్స్‌లో రాఘవేంద్ర, హవిష, బృందావన్‌లో దాడులు చేసారు. హోటల్స్‌లో మద్యం సేవిస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సుమారు 40 మంది పై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. హోటల్స్‌లో ఏవరూ మద్యం సేవించిన చట్టరీత్య చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. నిత్యం హోటల్స్ పై పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని వారు తెలిపారు.

## హెటిరో కంపెనీ ఆధ్వర్యంలో పుస్తకాలు బ్యాగుల పంపిణీ




జిన్నారం, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః జిన్నారం మండలంలోని ఊట్ల, సోలాక్‌పల్లి గ్రామా ల్లో హెటిరో కంపెనీ పిఓ భాస్కర్ చేతుల మీదుగా పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, పెన్‌కిట్ అందజేశారు. చదువుతోపాటు పేదరికాన్ని తరిమికొట్టవచ్చని పిఓ భాస్కర్ తెలియజేశారు. స్కూల్‌లో ఎలాంటి ఇబ్బందులున్నా తమకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రైవేటు స్కూళ్లలో వేలకు వేలు డబ్బులు కట్టి చదివిస్తున్న ప్రైవేటు స్కూల్‌లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లలో కూడా చక్కటి విద్య అందుతుందన్నారు. యుపిఎస్ స్కూల్ హెడ్‌మాస్టర్ చక్రపాణి హెటిరో కంపెనీ పిఓ భాస్కర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. హెటిరో కంపెనీ చేస్తున్న మంచి పనుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీరామ యువజన సంఘం అధ్యక్షులు పూజారి నందు కుమార్, హెటిరో కంపెనీ భాస్కర్, భరత్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ చక్రపాణి, వార్డు మెంబర్ మీసాల కృష్ణ, దొమ్మ అడివయ్య, కర్రె రామకృష్ణ, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక గురుకులాల్లో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

### మెదక్ ఈస్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ నిర్మల



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల, బాలుర గురుకుల పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులకు 5, 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మెదక్ ఈస్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసేవారు ఎస్సీ విద్యార్థులై ఎస్సీ కులధృవపత్రం, ఎస్సీ అనాథ, సెమీ అనాథ, వికలాంగులైతే శారీరక వికలాంగుల సర్టిఫికేట్ తీసుకురావాలని సూచించారు. ఈ దరఖాస్తులు ఈనెల 23 (నేటి)లోపు సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో అందించాలని ఆమె సూచించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతాయని, 2 గంటల తర్వాత స్టీల కేటాయింపు ఉంటుందని, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.